THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102073 సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No. H 93

సంపుటి: 19 సంచిక: 93 హైదరాబాదు, బుధవారం 13-4-1966 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రూ. 27-00
అర సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడి కాపీ	[illegible] పైసలు
ఆదివారం సంచిక	15 పైసలు
మూడు నెలకు తక్కువ	[illegible]

బేగంబజార్‌లో సర్దార్ భగత్‌సింగ్‌గారికి రాయని అనువైనమైన విగ్రహంను ఆరుగురి, నవాబ్ కమాల్ ఖాన్ సాహెబ్ దేవిడీ, హాకీమ్ నారాయణ్ దాస్ అప్పుడు ఎరుగువారు ఒక ఇల్లు నంబర్ 15-6-520 కలిగి ప్రధాన రహదారి మార్గంలో వుంది. నీరు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలిగి, 2-0 చదరపు గజాల విస్తీర్ణం కలిగి ఇప్పుడు నెలకు రు. 54/- అద్దె సంపాదిస్తున్నది మా ద్వారా 1966 ఏప్రిల్ 17 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు తుది సరిగా వేలం చేయబడును.

ఖమర్ అండ్ కంపెనీ ఆక్షనీర్స్
హరిబావులి, 28-2-541.

B.A.P.

రిక్షా లాగుడు వృత్తి నిర్మూలనకు ప్రభుత్వ సంకల్పం

ఈయేడు 9 లక్షల టన్నుల ఎరువులు లభ్యి

ఈమాత్రం కేటాయింపు మరీ అన్యాయం కాదని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 12

ఈయేడాది ప్రధానముగా వ్యవసాయిక రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు 85 లక్షల టన్నుల అమ్మోనియం సల్ఫేటు ఎరువు లభించ గలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు తెలియాజేశారు.

ఢిల్లీలో ముఖ్యమంత్రులు ఆహార మంత్రుల సమావేశానికి హాజరై నేడు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి విలేకరులతో ముచ్చటిస్తూ ఇప్పుడు రాష్ట్రానికి కేంద్రము పంపే ఎరువులు గిందటేటు బాగ్దాదము చేసిన మొత్తంకన్న సగానికి సగము ఎక్కువ అన్నారు. గిందటేటు బాగ్దాదము చేసిన మొత్తం కన్న చాలా తక్కువ మొత్తము 1 లక్షల టన్నుల పెర్టిలైజర్లు మాత్రమే రాష్ట్రానికి లభించాయి.

అయితే రాష్ట్రానికి ఈ సంవత్సరము 15 లక్షల టన్నుల ఎరువులు అవసరమని ముఖ్యమంత్రి అంచనా వేశారు ఇప్పుడు కాబోవు 9 లక్షల టన్నుల ఎరువులు లభిస్తాయంటే ఎక్కువ అన్యాయము జరుగలేదని భావించవచ్చు. పరిస్థితుల దృష్ట్యా ఈ కేటాయింపు సరియైనదేనని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాష్ట్రానికి క్రిమిసంహారక మందులు సప్లయి చేయడానికి కూడా కేంద్రము బాగ్దాదము చేసిందట.

వ్యవసాయిక పంటలు పెరగాలంటే పెట్టి లైజర్లు, క్రిమిసంహారకాలు, సరళతరమైన రుణాలు ముఖ్యమని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు. సహకారానికి ఈమూడు రకాల సహాయాలూ రైతులకు అందడము ముఖ్యమని కాసు ఢిల్లీ సమావేశములో పక్కాచేశారనని ముఖ్యమంత్రి తెల్పారు. లేకపోతే అశించే ఫలితాలు రాకపోవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో రైతులకు అవసరమైన సరళతర ఋణాలలో వాళ్లోపడకుండా మాత్రమే ప్రభుత్వము అందచేయగలుగుతున్నదని రిజర్వ్ బ్యాంకుద్వారా ఇతోధిక ఋణ సౌకర్యము అందాలని సహకార సంఘాలే చేకిర్కించుకొంటున్నదని వచ్చారు రైతులను అడుగోవాలని కాసు ఢిల్లీలో వివరించినట్లు శ్రీ బ్రహ్మానంద రెడ్డి విలేకరులకు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు అవసరమయ్యే ఋణ సౌకర్యము మొత్తం ఈయేడు 160 నుండి 200 కోట్ల వరకూ ఉంటుందని ఆయన అంచనా వేశారు. ఈ సంవత్సరము అధిక రాబడి రకము విత్తనాలు ఉపయోగించి పరిసంటు కింద రీ లక్షల ఎకరాలు, తొన్న కింద ఎకరాలు కనీసము పెంచు దేయించ దలచినట్లు కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు

సహకార సంఘాలు ఏర్పాటుకాని మెట్ట ప్రాంతాలు మెరక ప్రదేశాలలోని రైతులకు ఋణాలు లభించేందుకు స్థాపించబడనున్న వ్యవసాయ పరపతి కార్పొరేషన్‌ను విని యోగించుకోదలుస్తున్నట్లాయన ప్రస్తావించారు.

....

పరీక్షా కేంద్రంలో పోలీసు కాపలా

హైదరాబాదు ఏప్రిల్ 12

నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో విశ్వవిద్యాలయ పరీక్షలు జరుగుతున్నాయి.

విద్యార్థులు అనుచిత విధానాలను అవలంబిస్తూ, వారర్లను తెరచి చదువుతుండుటచే, వారి రక్షణకు పోలీసు బందోబస్తు పంపారు.

మీ పొలంనుండి మరికొంత ఆహార ధాన్యం పండించండి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ఆహార ధాన్యాల కొరత తీవ్రముగా వుంటున్న ఈ రోజులలో వర్షాకాలంలోగాని, వేసవి మొదటగాని కొద్దిలు పండించితే మీకూ దేశానికీ మేలు కలుగుతుంది. ఇది చాలత్వరగా తోడుకు వస్తుంది. అందులో కొన్నిరకాలు మూడు నెలలలో తోడుకు సిద్ధం అవుతాయి.

సంవత్సరంలో ఎరువయినా ఎన్నో రకాల భూమిలో ఇది పండుతుంది. కాని సుగుణమయిన వర్షపాతం గల సారవంతమయిన నల్ల ఎర్రగరుము దీనికి చాల తగినవి.

బాగా ఎరువు వేస్తే కొద్దిలు హెక్టార్లు నుండి 900 కిలోల దాన్యం ఇవ్వడమేగాక దండిగా పశుగ్రాసమూ ఇస్తుంది.

ట్రాక్టర్ల ఉత్పత్తి హెచ్చింపు

చెక్ సహాయంతో కొత్త ఫ్యాక్టరీ స్థాపనకు ప్రయత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

మనదేశంలో ఇప్పుడున్న ట్రాక్టర్లు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీల శక్తిని పెంచుటకు అనుమతి ఇవ్వడమేగాక తక్కువ ఆర్థిక శక్తిగల ట్రాక్టర్ల ఉత్పత్తికి చెక్ సహాయంతో పబ్లిక్ రంగంలో కొత్త ఫ్యాక్టరీ నెలకొల్ప జరుగుతుందని పరిశ్రమలమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలిపారు. తమ మంత్రిత్వశాఖ ఎం. పి. లతో కమిటి సమావేశంలో మాట్లాడుతూ వాళ్లకు ప్రదేశాలలో వ్యవసాయ కార్యక్రమాలకు అధికప్రాధాన్యం ఇవ్వడం దృష్ట్యా సరసరలలో రైతులకు వ్యవసాయ పరికరాలు ట్రాక్టర్లు అందచేయుటకు కృషి జరుగుతుందన్నారు. వాళ్లకు ప్రదేశాలకు తమువరకు ట్రాక్టర్ల దిగుమతి 40 వేల వరకు ఉంటుంది. ప్రభుత్వరంగములో ఏర్పరచే ఫ్యాక్టరీలలోపాటు 20 ఆర్థిక శక్తుల మధ్య రకం ట్రాక్టర్లు 12 వేలు 28 వేల వ్యవసాయ పరికరాలు ఉత్పత్తిచేయ జరుగుతాయి.

నల్లగొండ కాలేజీ లెక్చరర్లపై విద్యార్థుల దాడి

పరీక్షలలో కాపీలు కొట్టడం సాగనివ్వని కారణముగా

హైదరాబాదు, ఏప్రిల్ 12

నిన్నరాత్రి నల్లగొండ నాగార్జున కాలేజీ విద్యార్థులు రౌడీ మూకలు లెక్చరర్ల నివాసంపై దాడి చేసి ఒక లెక్చరరును కొట్టారు. నివారించ లోయిన వారి అతిథిని గాయపరిచారు.

మరల యీవేళ మధ్యాహ్నం నల్లగొండ బస్ స్టాండ్‌వద్ద నున్న హోటలులో దూరి మరొక లెక్చరరును తీవ్రముగా కొట్టారు.

ఈ కాలేజీలో యూనివర్సిటీ పరీక్షలలో అనుమతింపబడ వస్తున్న విద్యార్థుల అక్రమ పద్ధతులను అరికట్టడానికి పూనుకున్నందుకు పై విధంగా జరిగిందని తెలుస్తుంది. పరీక్షలు జరుగుతూ వస్తున్న కాలేజీలో జరుగుతూ వస్తున్న అపకీర్తి తెచ్చేపద్ధతిని లెక్చరరు సాగనియ్యని ఫలితంగా చాల మంది విద్యార్థులు రెచ్చిపోయి వారిని కొట్టడం జరిగింది కొంతమంది విద్యార్థులు కాపీకొట్టడమనేది అత్యంత దారుణమైనదని హడావిడి కావిస్తూన్నట్లు తెలుస్తుంది.

నిన్నరాత్రి సంఘటనలో తరుగాక విద్యార్థులు ప్రత్యేక కోపానికి గురైన లెక్చరర్లు నేటి ఉదయం విశ్వవిద్యాలయపు పరీక్షలను కలిసి పై సంఘటనలను వివరించి విద్యార్థుల దౌరాయింపులను తమకు రోజులో ఏ అపాయాన్ని ముందుగా తెలియచేసినప్పటికీ అదనపు పోలీసు రక్షణ జరగలేదని తమకు అపాయకరంగా పరిణమించిన యీ పరిస్థితినుండి తమను తప్పించమని కోరినారట.

మరల నేటి మధ్యాహ్నం ఐదున్నర స్టాండువద్ద సంఘటన పై లెక్చరర్లలో కొందరు పట్టణం విడిచి పోయే సమయములో జరిగింది.

ప్రిన్సిపాలుగాని పోలీసు అధికారులుగాని ముందుగా తెలిపినప్పటికీ పరీక్షలలో తగు చర్యలు తీసికొనక పోవుట చాలమందికి చింత కలిగిస్తోంది.

స్కాట్‌ను దేశంనుండి బహిష్కరించాలి

లోకసభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

బాగా సమస్యను అతర్జాతీయసమస్యగా చేయదలచిన రెడ్‌రెడ్ మైకేల్ స్కాట్‌పై ఎట్టి చర్యలు తీసికోవాలా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ లోకసభలో ప్రకటించారు.

కోపోద్రిక్తులయిన సభ్యులు, బాగా సమస్యపై ఐక్యరాజ్యసమితి స్కాట్ లేఖ వ్రాయటం, అజ్ఞాత బాగాలను తమ భూభాగంలోనికి రానీయని బర్మా ప్రభుత్వానికి నిరసన తెలిపిన విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చారు.

స్కాట్‌ను దేశం నుండి బహిష్కరించాలని వీరు కోరారు.

బాగాల్యాండు మీద సమితికి ఎట్టి అధికారమూలేదని శ్రీ స్వర్ణసింగు అన్నారు.

గుజరాత్ రాజస్థానులమధ్య కొత్త రైల్వేలైను

ఉదైపూర్, ఏప్రిల్ 12

రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలను కలిపే 214 మైళ్ల రైల్వే లైను కు రైల్వేస్టేట్ మంత్రి డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నేడు ప్రారంభోత్సవము చేశారు

శ్రీబ్రహ్మానందరెడ్డి-డా. మొదలియార్ల వివాదం

ముగిసినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 12

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మద్రాసు శాసన మండలిలో ప్రతిపక్ష నాయకులు డా॥ లక్ష్మణ స్వామి మొదలియార్‌కు జాబు వ్రాశామని తెల్పారు.

మద్రాసు ప్రభుత్వం, విదేశీ పారిశ్రామికులతో ఒప్పందాలు చేసికొనుటకు రాయబారాలు సాగించడము పై రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు ఉభయుల మధ్య వివాదం రేపలేగింది.

తమ జాబుకు డా॥ మొదలియార్ తీయని సమాధానం వ్రాశారని, ఇక టితో ఆ వివాదం ముగిసినదని ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులతో తెల్పారు.

....

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక

బారంగాబాదులో జరిగే ఎ. ఐ. సి. సి.లో రూపొందించే సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 12

వచ్చే సెప్టెంబరు మాసంలో బారంగాబాదులో జరుగనున్న ఎ ఐ సి సి సమావేశంలో కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక రూపుదిద్దికొంటుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి చారు

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ఈసారి వెనుకటికంటే ఉదయనీ, కూడిన పరిస్థితులకు అనుగుణముగా వుంటుందని ఢిల్లీ నుండి వచ్చినంతనే పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ముఖ్యమంత్రి అన్నారు

కాంగ్రెసును ఓడించుటకు ప్రతిపక్షాలు చేస్తున్నయత్నాలను ముఖ్యమంత్రి దృష్టిలేకా అనగనియండి చూద్దాం అన్నారు.

కామీ రి పారమెటు సీటుకుకాశానసభకు తమ జిల్లాలోని నియోజకవర్గం నుండి పోటీ చేస్తామని అన్నారు.

....

తుంగభద్ర అయకట్టు రైతుల రిట్ పిటిషనల త్రోసివేత

హైదరాబాదు, ఏప్రిలు 12

ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ (రెటర్ మెంట్ లెవీ చట్టం క్రిందనేరదని 49 మంది పెట్టుకొన్న రిట్ పిటిషన్‌లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి కొమరయ్య కొట్టివేశారు.

పిటిషన్ దారులంతా తుంగభద్ర కాలువ అయకట్టుకు చెందినవారు.

చట్టం సక్రమమైనదే కనుక, రిట్ పిటిషన్‌లను త్రోసివుచ్చుతున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు.

ముండ్రాయి అగ్ని ప్రమాదంలో ఇరువురి మరణం

హైదరాబాదు ఏప్రిల్ 12

మెదకుజిల్లా ముండ్రాయి గ్రామంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదములో రెండు పసిపిల్లలు, తల్లి దగ్ధమైపోయారు.

ఆటో రిక్షాలకొరతే అవరోధంగా ఉన్నదని షానవాజ్ ఖాన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

రిక్షాలాగుడు మానవ గౌరవానికి అర్హమైన వృత్తి కాదని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదనీ యినంత త్వరగా తత్వృత్తిని ప్రభుత్వం నిర్మూలించదలచుకున్నదని కార్మిక ఉద్యోగకల్పన శాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ నేడు లోకసభలో తెలిపారు.

డాక్టర్ రామ్ మనోహర్ లోహియా (ఎస్ ఎస్ పి.) లేదీనల తర్వాత షానవాజ్‌ఖాన్ సమాధానమిస్తూ రిక్షాలాగుడు వృత్తిని గూర్చి రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వము ప్రాసిన రాసిన సలహాతో రిక్షాలాగడం సైకిల్ రిక్షాల వరుసక్రమంగా తొలగించడానికి అవకాశం లేదు కాబట్టి ఉన్నదని షానవాజ్ తెలిపారు.

భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ రిక్షా లాగడం ఆరోగ్యానికి అంత హానికరం కాదన్న అభిప్రాయాన్ని వ్యక్తీకరించడము పై పత్రికలు తీవ్రంగా విమర్శించారు ఇట్టి అభిప్రాయాన్ని చిన్న అధికారి చేత వేయించడం గురించి తొలగించారని డాక్టర్ లోహియా కోరారు. ఎల్. ఎన్ మిశ్రా (ఇం) ఈ అధికారి అభిప్రాయం పత్రికా విజ్ఞతకు అగౌరవంగా ఉన్నదన్నారు.

కార్మిక ఉద్యోగ కల్పనశాఖ ఉపమంత్రి ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ రిక్షాలాగువారికి తగినంత బలకరమైన ఆహారం లేక వివిధ వ్యాధులకు గురి అవుతున్నారని అన్నారని వారి తీవ్ర పరిస్థితులు అభివృద్ధి పరచాలన్నారు ప్రభుత్వము వీరి సమస్యకు తగు రీతిగా తోడ్పడచూస్తున్నదన్నారు

నీరాతాగి ముగ్గురు మృతి

అనంతపురం, ఏప్రిల్ 12

అనంతపురంజిల్లా ధర్మవరం తాలూకా రెడ్డిపాయనికుంట గ్రామములో ఒక స్త్రీతోసహా ముగ్గురు నీరాతాగి తత్వాత చనిపోయారు.

వీరితో నీరాతాగిన మరొకరు పాలుకుమధ్య ధర్మవరం వైద్యశాలలో పడివున్నారు వీరంతా హరిజనకుటుంబానికి చెందినవారు.

నీరాపట్టిన కుండలను సరిగా కడుగక పోవటంచేత దానిలో పడిన నీరా విషపూరితమై ఈ సమాదము జరిగి ఉంటుందని అనుమానించబడుతున్నది.

రిపబ్లిక్ ఫోర్జి కంపెనీ కొలుగోలు

ప్రభుత్వం తీసికొనకపోయిన ఆల్విన్ కంపెనీ తీసికొనవచ్చని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 12

డా॥ ధర్మతేజ తదితరులు కలసి ఏర్పాటు చేయదలచిన రిపబ్లిక్ ఫోర్జి కంపెనీని ప్రభుత్వం తీసికొనకపోయిన ఆల్విన్ మెటల్ వర్క్సువారు తీసుకొనవచ్చని పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో రాష్ట్రముఖ్యమంత్రి వెల్లడించారు.

ఈమధ్య కామన్వెల్త్ చదివిన ప్రతిపక్ష నాయకులసమావేశంలో రామగుండం ధర్మల్ స్టేషన్, రిపబ్లిక్ ఫోర్జి కంపెనీ రాజమండ్రి పేపరు మిల్లు ఇత్యాది విషయాలను చర్చించిట్లు కూడా ముఖ్యమంత్రి తెల్పారు. రిపబ్లిక్ ఫోర్జి కంపెనీని రాష్ట్రప్రభుత్వం తీసికోవాలని ప్రతిపక్షాల ప్రతినిధులు సూచించగా శ్రద్ధగా ఈ విషయాన్ని పరిశీలించుతామని తాము తెల్పినవారు.

రేపు ఏర్పాటుచేసే సమావేశంలో రాయలసీమలోని పరిస్థితులు ఆహార సమస్య, ఇతర సమస్యలను చర్చిస్తామని ముఖ్యమంత్రి తెల్పారు

డా॥ ధర్మతేజ రామగుండంలో ధర్మల్ స్టేషన్ నిర్మించే పథకం విఫలమైనదని గమనుక అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సహకారముతో కొత్తగూడెం ధర్మల్ స్టేషన్ ఉత్పాదకశక్తిని పెంచే విషయాన్ని కేంద్రం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీశాఖలలోని పరిశ్రమల ప్రాతిపదికపై నిర్మాణానికి త్వరలో అనుమతిలభిస్తుందన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్త పరచారు ఈ ప్రాతిపదికపై నిర్మాణానికి రు 22 కోట్లు ఖర్చవుతుందని దీనివల్ల 28వేల యక్షరాలకు సాగునీరులభిస్తుందని అంచనా వేయబడుతున్నది.

విశాఖపట్నం ఉక్కుకర్మాగారము విషయం ప్రస్తావించి అది వస్తుందనే తమ విశ్వాసమని అన్నారు -----

అజ్ఞాత నాగనాయకునితో సంప్రదింపుల ముగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

నాగసమస్యపరిష్కారానికి గొప్ప ప్రగతి సాధించబడకుండానే అజ్ఞాత నాగానాయకుడు కఘూటోసుఖాయ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మధ్య రెండురోజుల రాజకీయ సంప్రదింపులు నేటితో ముగిశాయి. నేటి సాయంత్రం 40 నిమిషాలపాటు వీరి సంప్రదింపులు జరిగినతర్వాత అధికార ప్రతినిధిని కలుసుకోగా ఈ సంప్రదింపులందు కొన్ని నిర్మాణాత్మక ప్రతిపాదనలు చేయబడినవని వాటిని అజ్ఞాత నాగానాయకులు ఇంకా పరిశీలించవలసి ఉన్నదన్నారు.

మున్ముందు అజ్ఞాతనాగనాయకులు తిరిగి ప్రభుత్వంతో సంప్రదించే అవకాశము లేకపోలేదు.

ప్రధాని శ్రీమతి గాంధి నాగ అజ్ఞాతనాయకుడు సుఖాయ్‌తో చర్చలు జరుపకముందు నాగశాంతి బృందము సభ్యుడు శ్రీ బి. చాలిహా ప్రధానిని 15నిముషాలపాటు కలిశారు.

సుఖాయ్‌తో చర్చల అనంతరము మంత్రిని దిల్లీకార్యదర్శి ధర్మవీర శ్రీ చాలిహా మళ్ళీ ప్రధానిని కలిశారు.

వివాహములకు తొలత సరుకులు
NN CLOTH MERCHANT
నీలకంఠం నర్సములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైదరాబాద్. ఫోన్: 41007

డివిజనల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే
సికింద్రాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం

సెంట్రల్ రైల్వే వేలం ప్రకటన

భారతాన్యమని తరపున ఈ క్రింది స్టేషనులలో నోటీసు బోర్డులలో అంటించిన నోటీసుల ప్రకారం ఎక్కిన రెండవది ఎవరు తీసుకోకుండా ఉండిన వస్తువులను ఇండియన్ రైల్వేల ఆక్టు యొక్క 55 మరియు 56 సెక్షనుల అనుసరించి ఆయా స్టేషను ఎదుట నమోదుచేయబడిన తేది సమయము లందు బహిరంగ వేలము వేయబడును.

(1) సికింద్రాబాద్ పార్సెల్ కార్యాలయము	27-4-1966 (బుధవారము) ఉ॥ 10-00 గంటలకు
(2) హైదరాబాద్ పార్సెల్ కార్యాలయము	28-4-1966 (గురువారం) ఉ॥ 10-00 గంటలకు
(3) హైదరాబాద్ గుడ్సు కార్యాలయము	29-4-1966 (శుక్రవారం) ఉ॥ 10-00 గంటలకు

వేలమునకు ఉంచబడిన వస్తువులలో దేనినైనను మొత్తమునకు గాని పరిధైన వర్ణన లేక బాగోగుల విషయములలో అధికారవర్గము బాధ్యత వహించదు మరియు సరకు వస్తువులలో దేనినైనను వేలంనుండి నిలిపివేసే అధికారము వారిలో ఉన్నది. వేలమునకు ఉంచబడిన వస్తువులను వేలం జరిగేముందు రెండు రోజులు ఉ॥ 11-00 గంటల నుండి 1-00 గంటవరకు మరియు 2-00 గంటలనుండి 5-00 గంటల వరకు తనిఖీ చేయవచ్చును. వేలం యొక్క వివరములు మరియు నియామకములకొరకు సంప్రదించండి.

మేనర్స్: జె. మూసా అండ్ సన్స్
గవర్నమెంట్ అండ్ సెంట్రల్ రైల్వే ఆక్షనీర్స్,
దివాన్ దేవిడి, హైదరాబాద్.
గ్రామ్స్: ఆక్షనీర్స్: ఫోన్: 44111.

ఏటా 3 మిలియన్ మెగా వాట్లచొప్పున విద్యుదుత్పత్తి శక్తిహెచ్చింపు

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి డాక్టర్ కె.ఎల్.రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

విస్తృతమైన విద్యుచ్ఛక్తి అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టుటకై ఒక సాంకేతిక కమిటిని వేయుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ ఈకమిటి పరిపాలనా వ్యవస్థకు తోడ్పడగలదనీ కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె.ఎల్ రావు నేడు లోకసభలో తెలిపారు.

1980 వరకు 60 మిలియన్ కిలోవాట్ల ఉత్పాదకశక్తిని అందుకొనడానికై ఏటా మూడు మిలియన్ మెగావాట్లచొప్పున విద్యుత్ఉత్పాదకశక్తిని రానున్న 15 సంవత్సరాలలో పెంచుతూ పోవాలి.

వార్షిక పంచవర్ష ప్రణాళికాకాలములో స్థాపిత విద్యుత్ఉత్పాదకశక్తిని 11 మిలియన్ కిలోవాట్లను రెండింతలు పెంచాలని నిర్ణయించబడినది.

తమ మంత్రివర్గపు డిమాండ్లపై జరుగుతున్న చర్చసందర్భంగా డాక్టర్ రావు మాట్లాడుతూ గత సంవత్సరం విద్యుచ్ఛక్తి నీటిపారుదల రంగంలో సాధించిన అభివృద్ధి అమోఘమైనదన్నారు.

1963 మార్చి వరకు మరో 2 మిలియన్ ఎకరాలకు నీటిసౌకర్యంకల్పించబడినది. జూన్ వరకు మరోపదిలక్షల ఎకరాలకు నీటిదుపాయం సమకూర్చబడుతుంది ఏప్రిల్ మే నెలల్లో నాగార్జునసాగర్ కింద ఆరులక్షల ఎకరాలకు మహానది డెల్టాలో రెండులక్షల ఎకరాలకు కోసిప్రాజెక్టు కింద రెండు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వబడుతుంది.

1966 మార్చితో ఆఖరయిన సంవత్సరంలో స్థాపితవిద్యుదుత్పాదకశక్తి రెండు మిలియన్ మెగావాట్లకు పెంచబడినది ఈనెలలో వచ్చేనెలలో మరో ఐదు లక్షలకిలోవాట్ల ఉత్పాదక శక్తి ఏర్పరచబడుతుంది.

--

60 మంది సాయుధ పాకిస్తానీల దుర్చర్య

భారత భూటుపోస్టుపైదాడిచేసి ఒక పాకిస్తానీని విడిపించుకొని పోయినసంఘటన

కలకత్తా, ఏప్రిల్ 1

60 మంది పాకిస్తానీలు ఆయుధాలు ధరించి గత శనివారం భారత భూభాగంలో ప్రవేశించి సరిహద్దు బెంగాల్ తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని సదర్ బోట్ పోస్టులోని ముగ్గురు కానిస్టేబుల్‌లను చెరపట్టుకొనివెళ్ళారు ఈవారిని పట్టి ఉంచిన ఒక పాకిస్తానీని అరెస్టుచేయగా వారు ఆతనిని విడిపించుకొనివెళ్ళారు. ఈ సాయుధ పాకిస్తానీలు ఐదురౌండ్ల మందుగుండు సామగ్రిని ఒకరైఫిలును లాగుకొని వెళ్ళారు.

ఉభయ దేశాలు గత ఆదివారం కాన్పెంటు ఒప్పందాన్ని చేసుకున్న తర్వాత జరిగిన మొదటి సంఘటన ఇది. ఈ సంఘటనవలన తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి పశ్చిమ బెంగాలు ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణను అందజేసింది.

—....

అగ్నిప్రమాదాలలో 8 మంది మృతి

మాంఘీర్, ఏప్రిల్ 12

మాంఘీర్ జిల్లాలోని 2 గ్రామాలలో అగ్నిప్రమాదాలందు 8 మంది చనిపోయారు. ఈ రెండు గ్రామాలు మరియు ఈజిల్లాలోని ఇతర ప్రదేశాలలో ఈవారమందుజరిగిన అగ్నిప్రమాదాలలో మొత్తం 68 మందికి పొట్టు కాలి గాయాలు ఏర్పడినవి. మాటికి పైగా పశువులు చనిపోయినవి. రు. 3 లక్షల మేరకు ఆస్తినష్టం కల్గింది.

భారత ప్రధాని బర్మా సందర్శన

రంగూన్, ఏప్రిల్ 12

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ సమ్వత్సరాంతములో గా బర్మాను సందర్శించగలరని వారిని ఆహ్వానించిన బర్మా విప్లవ ప్రభుత్వం తెల్లడించినది.

ప్రకటన

కల్ కూడె రామమ్మ కాశీ వీరప్ప సోమవారము కాశీ విశ్వనాథుడుగారి కుమారుడైన మల్లయ్య వ. వీరప్పగారు వారి తల్లిని నానా బాధలుపెట్టి ఇంటినుండి వెడలగొట్టి యున్నాడు. మరియు ఆతనితల్లి యగు రామమ్మ స్వంతముగా ఆ గ్రామమున ఇల్లు కట్టి యున్నది. అట్టి ఇంటికి తూ॥ ఉన్నిహామమయ్య వ॥ గడ్డల లక్ష్మమ్మ ఉ॥ చందాపురం బుచ్చప్ప, దక్షిణం. బజారు గల దానిని ఆ మ్ము ట కు ప్రయత్నించు తున్నాడు. యెవరైన కొనినయెడల చట్టరీత్యా వారిపై చర్యగైకొన బడును. దీనికి బాధ్యులుకొన్నవారు కాగలరని ఇందుమూలముగా తెలియ జేయబడినది.

ఇట్లు
గొల్ల రామమ్మ
కల్ కూడె వీరప్ప
అంటువారము,
కాశీ విశ్వనాథుడు.

రుచికరమైన వంటలకు టెలిఫోన్ బ్రాండ్

మిరిచి పౌడర్

telephone brand
MIRCH POWDER

మంచి మిరపకాయలనుండి తయారయిన కర్రీ లేదా కర్రీపౌడర్
మేఘజీ జీవరాజ్ పా
బేగం బజార్, హైదరాబాదు
kiran

భారత రేవులలో ఆహార ధాన్యాల దిగుమతి

మార్చివెలలో సుమారు 9 లక్షల టన్నులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

భారతరేవులలో 1966 మార్చిలో 9 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతయ్యాయి. ఇంతకు ముందు దేనెలలోనూ యింత హెచ్చుమొత్తంలో ఆహార ధాన్యాలు దిగుమతి కాలేదు. దీనికితోడు మరో సుమారు 68 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు కూడా దిగుమతయ్యాయి. ప్రస్తుత సంవత్సరంలో మొత్తంమీద దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలూ, ఎరువులూ, విదేశంగా పంపబడిన ఆహార దినుసులూ దిగుమతయ్యాయి. విశాఖపట్టణం రేవులో పదిరోజులపాటు సమ్మె జరగడము కారణముగా విశాఖపట్టణం కలకత్తా రేవులలో నౌకలనుంచి సరుకు దింపడంలో యిబ్బందులు కలిగినా మొత్తంమీద హెచ్చు మొత్తంలో భారతరేవులలో హెచ్చుమొత్తం దిగుమతిజరగడం గమనార్హం.

విశాఖపట్టణం రేవులో రేవు కార్మికులు మార్చినెలలో పదిరోజుల పాటు సమ్మెచేయడం కారణంగా సరుకు చేరవేత కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి.

--

నీటిని శుద్ధిచేసే సాధనం

హాంబర్గు, ఏప్రిల్ 12

మలినమైన నీటిని పరిశుద్ధం చేసే చిన్నసాధనాన్ని పశ్చిమ జర్మనీ పారిశ్రామిక సంస్థ తయారు చేసింది. మంచినీటి సౌకర్యం లేనిచోట్ల గృహాలకు ఇది ఎంతో ఉపయోగిస్తుంది. మూడు అరలుగల ఈ యంత్రంలో, మొదటిఅరలో నీరువడగట్టబడుతుంది. రెండవ అరలోని కార్బన్‌ఫిల్టర్, నీటిలో కలసిఉన్నట్లోరిదమును, 3వ అరలోని అయన్ ఎక్స్‌ఛేంజర్, రసాయనిక ద్రవ్యాలను హరించుతాయి. రేడియో ధార్మికప్రభావంవలనవస్తే మలినా మాత్మశక్తిని గూడా హరించేందుకు ప్రత్యేకమైన మిక్సెడ్ బెడ్ అయన్ ఎక్స్‌ఛేంజర్ కూడా దీనిలో అమర్చుతారట. (యు-పి-యస్)

--

హర్యానా ప్రాంతానికి వ్యాయకళాశాల

చండీగడ్, ఏప్రిల్ 12

(యు-పి-యస్), పంజాబ్ రాష్ట్రవిభజన కారణంగా పాటియాలా, చండీగడ్‌లలో ఉన్న రెండు న్యాయకళాశాలలు పంజాబ్ మాతా ప్రాంతానికే చెందుతాయి-కారణంగా హర్యానా ప్రాంతానికి కొత్తగా న్యాయకళాశాల నెలకొల్పవలసి వస్తుంది-

జాంద్ర పరాభవ సం॥
దైత్రి కృష్ణ అష్టమి
ఉ 11-57 ఉత్తరాషాఢ రా 8-58
రాత్ర 1-27 మొ: 3- 4 వరకు
(శాలివాహనశకము: 23-1-1888)
13-4-1966 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

13 ఏప్రిల్ 1966 బుధవారం

ఇండియా-నేపాల్ సంబంధాలు

—(o)—

కొద్దిరోజుల పర్యటన నిమిత్తము నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ సూర్యబహద్దుర్ థపా, ఆయన సతీమణి మొన్న మన దేశానికి విచ్చేసినారు. నాన్‌గల్‌లోని యెరువుల ఫ్యాక్టరీ మొదలుకొని మద్రాసులోని పెరంబూరు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీవరకు మన దేశములోని వివిధ ప్రాంతాలను, అభివృద్ధి పథకాలను నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ సూర్యబహద్దుర్ థపా సందర్శించగలరు. మొన్న ఢిల్లీ విమానాశ్రయములో నేపాల్ ప్రధాన మంత్రికి, ఆయన వెంట వచ్చిన బృందానికి స్వాగతమిచ్చుచు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తుతించినట్లు భారత- నేపాల్ దేశాలమైత్రి చరిత్రాత్మకమైనది; మన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఆశించినట్లు చరిత్రాత్మకమైన మన రెండు దేశాల మైత్రి నేపాల్ ప్రధాన మంత్రి ప్రస్తుత పర్యటనవలన మరింత సుదృఢము కాగలదని చెప్పవచ్చును. నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ సూర్యబహద్దుర్ మన దేశములోనే ఉన్నత విద్య అభ్యసించినారు; అందువలన మన రెండు దేశాలమధ్య సరియైన అవగాహన పెంపొందడములో నేపాల్ ప్రధాన మంత్రిగా శ్రీ సూర్యబహద్దుర్ గణనీయమైన పాత్రను నిర్వహించడానికి అవకాశమున్నది.

మన పొరుగునఉన్న దేశాలలో చరిత్రాత్మకముగా, సాంస్కృతికముగా, భౌగోళికముగా నేపాల్ మనకు అత్యంత సన్నిహితమైన దేశము. అందుచేత మన రెండు దేశాల ప్రజలకు ఒకరి విషయాలలో మరొకరికి ఆసక్తి ఉండడములో ఆశ్చర్యము లేదు. మొన్న ఢిల్లీకి వచ్చిన తరువాత జరిగిన సమావేశము నేపాల్ ప్రధానమంత్రికి శ్రీమతి ఇందిరా గాంధి తమ విదేశ పర్యటన విశేషాలను వెల్లడించినట్లు తెలియుచున్నది. అంతేగాక తామ్రెంట్ ఒప్పందము తరువాత భారత - పాకిస్తాన్ సంబంధాలలో వచ్చిన మార్పులను, ముఖ్యమయిన అంతర్జాతీయ సమస్యలను, రెండు దేశాలకు ఆసక్తి కలిగిన యితర విషయాలను గురించి గూడ యిద్దరు ప్రధానమంత్రులు చర్చించినట్లు తెలియుచున్నది. భారతదేశపు క్లిష్ట సమస్యలను, బాధ్యతలను, ప్రత్యేకించి పాకిస్తాన్-చైనాలవలన మనకు కలుగుచున్న చిక్కులను నేపాల్ వాస్తవిక దృక్పథముతో అర్థము చేసుకొనవలసియుండును.

భారతదేశపు స్వాతంత్ర్యానికి, సార్వభౌమాధికారానికి భంగము కలిగినచో నేపాల్ రక్షణ గూడ ప్రమాదములో పడిపోగలదను అంశాన్ని నేపాల్ గుర్తించవలసియున్నది; మన రెండు దేశాల శ్రేయస్సు, రక్షణ అవిభాజ్యమయినవను సత్యాన్ని నేపాల్ యింకను స్పష్టముగా గమనించక తప్పదు. వీలయినంతవరకు భారతదేశము నేపాల్ సర్వతోముఖ అభివృద్ధికి చేయూత నిచ్చుచున్నది; నేపాల్ లో అనేక ఆర్థిక, సాంకేతిక పథకాలకు మన దేశము సహాయపడుచున్నది నేపాల్ ప్రధాన మంత్రి ఆర్థికశాఖ అధికారులను గూడ తమ వెంట తీసుకొని వచ్చినారు. భారతదేశపు ఆర్థిక సహాయానికి నేపాల్ యిచ్చుచున్న ప్రాముఖ్యమునకు యిదొక నిదర్శనము. భారత-నేపాల్ దేశాల ఆర్థిక సంబంధాలను గూర్చి యీ పర్యటన సందర్భములో దీర్ఘముయిన చర్చలు జరుగగలవు. ఇవి మన రెండు దేశాలకు లాభప్రదముగా పరిణమించగలవని ఆశించుచున్నాము.

---

800 కోట్లకు పైగా జీవిత భీమాసంస్థ వ్యాపారం

బొంబాయి, ఏప్రిల్ 12

జీవిత భీమాసంస్థ 1965-66 ఆర్థిక సంవత్సరములో 800 కోట్ల దాకా వ్యాపారము పూర్తి చేసింది. గత సంవత్సరము 888 కోట్ల వ్యాపారానికి అనువు కలిగిందికూడా.

గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 15.62 లక్షల పాలసీలు జారీ అయ్యాయి. కొత్త వ్యాపారము ప్రకారము 16.29 లక్షల ప్రీమియంలు ఉన్నాయి. ఈకొత్త వ్యాపారము గత సంవత్సరము వ్యాపారముకన్న 99 కోట్లు అధికము.

సాధారణ భీమా వ్యాపారములో జీవిత భీమాసంస్థకు 1.71 కోట్లుపైగా ప్రీమియం ఆదాయము లభించింది అంతకు క్రితము ఏడాది ఈఆదాయం 48.52 లక్షలు.

గాయానికి కొత్త రకము పట్టీ

హాంబర్గు, ఏప్రిల్ 11

హామ్ బర్గుకు చెందిన శస్త్రచికిత్సా నిపుణులు మాట్టు గేలెలు గాయాలకు క్రొత్తరకం చికిత్స కనిపెట్టారు. గాలిని, నూనెని, సూక్ష్మ జీవుల్ని చొరనివ్వని యాన్టిలిక్ ఈ స్టర్ పట్టీతో గాయాన్ని మూస్తే గాయం త్వరలో మానటమే గాకుండా, పట్టీని మళ్ళీ తీసే నిమిత్తం లేకుండా శరీరములో కలసి పోతుంది. గాయమైన మచ్చగా గూడా ఉండదు ఈ చికిత్స ముఖం మీద వర్తిస్తే గాయాలకు ఎంతో మేలు చేస్తుందని భావించబడుతున్నది.

--

వ్యవసాయ పరిశోధనా కేంద్రానికి ఫైటోట్రాన్ యంత్రం

ఆస్ట్రేలియానుండి సమకూర్పు

అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

వ్యవసాయ పరిశోధనకు కావలసిన వివిధరకాలయిన కృత్రిమ వాతావరణాన్ని సృష్టించే అత్యధునాతన పరిశోధనా యంత్రాన్ని పైటోట్రాన్ "ను భారతదేశములోని కేంద్ర వ్యవసాయ పరిశోధనాలయములో నెలకొల్పేందుకు గాను ఆస్ట్రేలియాకు చెందిన వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా సంస్థ (సి యస్. ఐ. ఆర్ ఓ) భారత ప్రభుత్వానికి తమ సంసిద్ధతను తెలియపరచింది.

ఈ యంత్రి సహాయముతో పరిశోధనాలయములోనే వివిధ ఋతువులను కల్పించి, మొక్కలు పెయినా ఆ వాతావరణ ప్రభావం ఎలా వుంటుందో ప్రయోగాలు, పరిశోధనలు చేయవచ్చు.

ప్రభుత్వం యీ సమస్యకు అధిక్యత ఇవ్వటం జరిగితే, కొలంబోపథకంకింద పైటోట్రాన్ యంత్రాగం మనకు అతిత్వరలోనే లభిస్తుంది. వ్యవసాయ ఉత్పత్తిని పెంచటానికి, మేలురకం ఫలసాయాన్ని పొందటానికి బహుముఖంగా కృషిచేస్తున్న ప్రణాళికా సంఘమువారు, దేశములోవ్యవసాయ పరిశోధనను ఉన్నతస్థాయిలో ప్రోత్సహించటానికి గాను, ఆస్ట్రేలియా నుంచి పైటోట్రాన్ యంత్రాంగాన్ని తెప్పించే విషయానికి ప్రాముఖ్యం యివ్వటానికి యోచిస్తున్నదని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

(యు-పి-యస్-)

విద్యార్హతలులేని ఉపాధ్యాయులచే విజ్ఞానశాస్త్ర బోధన

జరుగుతున్నట్లు భారత విద్యా పరిశోధన-తర్ఫీదు కేంద్రపు పరిశీలనలో వివరణ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 12

సెకండరీ విద్యాలయాలలో పనిచేసే ఉపాధ్యాయులలో అత్యధికులకు శాస్త్రములో ధింపే శాస్త్రవిభాగానికి కావలసిన అర్హతలు లేవని భారత విద్యా పరిశోధన- తర్ఫీదు సంస్థ వారు దేశవ్యాపితంగా జరిపిన సర్వేలో వెల్లడయింది.

ఈ సర్వే రిపోర్టును భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖకు అందజేశారు-

సర్వే దేశవ్యాపితంగా జరిగింది- మొత్తం 80 వేలమంది ఉపాధ్యాయులను విచారించారు.

విద్యా ప్రమాణాలను పెంచుటకు తక్షణమే తగుచర్యలను తీసికోవాలని రిపోర్టులో పేర్కొనబడింది

ఇంగ్లీషుభాషను బోధించేఉపాధ్యాయులలో 38.81 శాతం మేరకు తగిన విద్యార్హత లున్నాయి. భూగోళం బోధించే ఉపాధ్యాయులలో 8.67, ప్రాంతీయ భాషాబోధన చేసేవారిలో 21.47 శాతం మందికి తగిన విద్యార్హతలున్నట్లు సర్వేలో తేలింది.

శాస్త్రవిజ్ఞానం బోధించే వారికి 16.66 శాతానికి తగిన విద్యార్హతలు ఉన్నాయి. వీరిలో ఫిజిక్స్ బోధించే వారిలో 8.81 శాతం, రసాయన శాస్త్రం బోధించేవారిలో 2.91 శాతానికి జీవశాస్త్రం బోధించేవారిలో 0.92 మందికి మాత్రమే తగిన విద్యార్హత లున్నట్లు తేలింది.

హైస్కూళ్ళలో విషయ బోధనకు తగిన అర్హతలున్న ఉపాధ్యాయులు లభించకపోతే, విద్యార్హతలు లేని వారితో ఆ విషయాన్ని బోధించవేస్తున్నట్లు ఈ సర్వే తెలుపుతున్నది. ఇందువల్ల, విధిగా విద్యాప్రమాణాలు తగ్గి పోతున్నాయి.

శాస్త్రబోధనా పరిమాణాలను ఉద్ధరించుటకు వీలుగా, దేశాలలోని 20 నిశ్చల విద్యాలయాలలో విజ్ఞాన శాస్త్ర బోధనలో పాలుగు సంవత్సరాలపాటు తర్ఫీదు నివ్వాలని విద్యాశాఖకు సర్వే కమిటీ సూచించింది. ఈతర్ఫీదు పి. యు. పి. ప్యానయిన అభ్యర్థులకు ఇవ్వాలని కూడా రిపోర్టులో సూచించబడింది-

శాకినాడలో మే మాసంలో పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాదు, ఏప్రిల్ 12

హైదరాబాద్ పారిశ్రామిక ప్రదర్శన సంఘం ఆధ్వర్యాన మే 9నుండి 31 వరకు శాకినాడలో పారిశ్రామిక ప్రదర్శనం ఏర్పాటు చేయనున్నారు

ఈప్రదర్శనం ఏర్పాటుకు తిల్లాకలెక్టర్ అనదుల్లానయీద్ అధ్యక్షతన అధికార-అనధికార సభ్యులతో ఒక సంఘం రూపొందించబడింది. విశాలాంధ్రావలసినవారు శాకినాడ, పారిశ్రామిక ప్రదర్శనం కన్వీనర్‌కుగాని, హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటి కార్యదర్శి పేరగాని వ్రాయవలసి వుంటుంది.

....

నాగార్జునసాగర్ కాలువలకు ప్రధాని ఇందిరచే జులైలో నీటి విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 12

ప్రపంచములోనే అతిపెద్దదైన నాగార్జునసాగర్ ప్రాజెక్టునుండి వేసవికాలపు పంటకు, ఎడమ కాలువలకు జులైలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నీరు విడుదల చేస్తారు. ఇందు నిమిత్తం ఆమె జూన్ ఆఖరుకు లేదా జులై తొలివారంలో ఆంధ్రప్రదేశ్‌కు రానున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఢిల్లీనుండి తిరిగి వచ్చిన విలేకరులతో ముచ్చటిస్తూ తెలిపారు.

ప్రాజెక్టుకు డి సేచ్యానికి నీరు విడుదలకావడంలో నాగార్జునసాగర్ తొలి దశ నిర్మాణం పూర్తి అయినట్లు ఈ నీటితో 5.79 లక్షలఎకరాలకు సేద్యపు నీరు లభిస్తుంది. కుడి వైపు కాలువ ద్వారా 4.92 లక్షల ఎకరాలకు ఎడమ వైపుకాలువద్వారా 0.87 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది ప్రాజెక్టు పూర్తయితే 22 లక్షల ఎకరాలకు సేద్యపునీరు లభిస్తుంది.

నాగార్జునసాగర్ డాంవద్ద స్మారక ప్రధానులు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి విగ్రహాలు ప్రతిష్ఠించడానికి రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించినట్లు కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు వెల్లడించారు.

--

కోయనాజలాశయంకృష్ణా నదికి మళ్లింపు

పూనా, ఏప్రిల్ 12

కృష్ణానదిలో నీటి మట్టం యెక్కువగా ఉన్నందున కోయనా డాంనుండి నీరు కృష్ణానదికి మళ్ళించడం నిన్నటి నుండి ప్రారంభమైంది.

ఇలా కోయనా నీరు కృష్ణానదికి మళ్ళించడం ఏప్రిల్ 6 వరకూ సాగుతుంది. ఇందుకు అధికార పూర్వకంగా నిర్ణయం గైకొనబడింది.

పులివాత బడిన పోలీసు సూపర్నెంటు, మేజిస్ట్రేటు

పాణిహోన్‌పూర్, ఏప్రిల్ 12

ఇద్దరు బందిపోటు దొంగలను పట్టడానికి ఇక్కడి ఒక అడవిని గాలిస్తుండగా నిన్న పాణిహోన్‌పూర్ పోలీసు సూపర్నెంటు శ్రీ గోపాల కృష్ణ వాజపాయి, మేజిస్ట్రేటు శ్రీ శ్యాంబిహారీ దీక్షిత్‌పై ఒకపులి విరుచుకపడి తీవ్రముగా గాయపర్చింది. ఇద్దరు అధికారులు తర్వాత ఆసుపత్రిలో మరణించారు.

పోలీసు దళములోని ఒక వ్యక్తి పులినికూడా కాల్చి చంపాడు. ఆ తరువాత వీరుపన్నిన వలలో ఆ ఇద్దరు బందిపోటు దొంగలు కూడా చిక్కుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ ధేబర్ పర్యటన

హైదరాబాదు, ఏప్రిల్ 12

మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యు.ఎన్. ధేబర్ ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజులపాటు పర్యటించడానికి ఏప్రిల్ 28న ఇక్కడికి రానున్నారు.

శ్రీ ధేబర్ విజయవాడలో గాంధీ పర్వతముపై మూడోవరుసరెట్లపాటుకు ఏప్రిల్ 24న ప్రారంభోత్సవం చేస్తారు. అనాటి ఉదయం కాంగ్రెస్ నాయకులు, గాంధీస్మారకనిధి, ఖాదీ కార్యకర్తల సమావేశములో వారు ప్రసంగిస్తారు. ఆ నాటి సాయంత్రము శ్రీ ధేబర్‌తోపాటు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఎ.పి.సి.సి. అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి విజయవాడలో పౌరసన్మానం జరుగుతుంది-

విజయవాడ స్టేడియమ భవనాల ప్రారంభోత్సవానికి శ్రీ ధేబర్ అధ్యక్షత వహిస్తారు. ఆ తర్వాత విజయవాడ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యర్యాన బహిరంగసభలో ఉపన్యసించగలరు-

25 ఏప్రిల్‌న వారు హైదరాబాదు నుండి బొంబాయికి బయలుదేరివెడతారు-

కచ్ సరిహద్దులలో 610 మైళ్ల రోడ్ల నిర్మాణము

14 కోట్ల వ్యయంతో కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

కచ్ సరిహద్దు ప్రాంతాలలో మొత్తం 610 మైళ్ళు పొడవు రోడ్ల నిర్మాణానికి కార్యక్రమం తయారు చేయబడింది. కొన్నిచోట్ల నిర్మాణం కూడా ప్రారంభమై సాగుతున్నది

ఈరోడ్ల నిర్మాణ కార్యక్రమాలకయి దాదాపు 14 కోట్లు ఖర్చవుతుందని నేడు లోకసభలో రవాణాశాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు. కాస్టింగ్ ఒప్పందంవల్లే ఈ సరిహద్దు రోడ్ల నిర్మాణ కార్యక్రమము వేగంగా ఏమీ నడలింపబడలేదనికూడా ఆయన మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

వీరరాఘవపురంలో జాతర

ఆత్మకూర్, ఏప్రిల్ 12

ఆత్మకూర్ తాలూకాలోని వీరరాఘవపురంలో శ్రీ కోదండరామస్వామి దేవాలయం జాతర మార్చి 31 నుండి ఈనెల 7వరకు వైభవంగా జరిగింది. వేలాది సంఖ్యలో భక్తులు విచ్చేశారు. దేవాలయం నిర్వాహక సంఘం ప్రెసిడెంట్ శ్రీ నారాయణాచారి యాత్రికులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్.ఎన్. అచంట జాతర సందర్భంలో దేవాలయాన్ని సందర్శించారు ఈసందర్భంలో పశు ప్రదర్శనం కూడా ఏర్పాటు చేశారు. ఉత్తమపశువులకు కలెక్టర్ బహుమతులు పంచిపెట్టారు.

ప్లానింగ్ కమిషన్‌తో విభేదాలు లేవు

లోకసభలో కేంద్రాహారమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

వ్యవసాయ విధానము గురించి తనకు ప్లానింగ్ కమీషన్‌తో మౌలికమైన విభేదాలేర్పడ్డాయన్న ఆరోపణను నేడు లోకసభలో కేంద్రఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంనిరాకరించారు.

వ్యవసాయ పరపతి విధానం విషయములో మాత్రం ప్లానింగ్ కమీషన్ మద్దతు తనకు ఉన్నదని ఆయన అన్నారు. అయితే రిజర్వుబ్యాంకుకు అవసరమయినధనం అందజేసే విషయములో కొన్ని ఇబ్బందులు వున్నాయి. వాటి విడదీయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

హెక్టారుకు 4480 కిలోలు రాలబడి ఉండే కొత్త ఐ. జె. 2410 వరి విత్తనం

— రాజేంద్రనగర్ పరిశోధనలు

హైదరాబాద్, ఏప్రిల్ 12

కైమగ్ నేటివ్ వరి రకములన్నవి ఎక్కువ దిగుబడిని ఇవ్వగల ఐ. జె. 2410 వరి రకాన్ని రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయము వారు జరిపిన పరిశోధనల వల్ల కనుగొన్నారు. హెక్టారుకు రు 1681 విలువచేసే 4181 కిలోల వరి కైమగ్ నేటివ్‌వల్ల పండితే ఈ ఐ. జె. 2410 వరి రకం ద్వారా హెక్టారుకు రు. 2106 విలువచేసే 448 కిలోల ధాన్యం రాలబడి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఈకొత్త వరి రకం వినియోగించి అధికోత్పత్తికి పూనుకోడానికి ఉత్సాహం చూపగలరని విస్తృతంగా సాగిన ప్రయోగాల్ని బట్టి తెలుస్తున్నది నాలుగు విత్తనాల క్షేత్రాల్లో వేర్వేరు మొత్తాలో హెక్టారైన్లు వాడగా దిగుబడిఅయిన ధాన్యం సరాసరి లెక్కగట్టితే ఐ. జె. 2410 రకంవల్ల హెక్టారుకు 4480 కిలోలు ధాన్యం పండుతుందని తేలింది. వ్యవసాయ కళాశాల అగ్రోనమీ విభాగం నిపుణుడు శ్రీ ఆర్. సూర్యనారాయణరావు అధ్యక్షత ఈ పరిశోధనలు జరిపారు.

